RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 390 | 02 మంగళవారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

### హామీలు నెరవేర్చాకే

## ఎన్నికల్లో పోటీ చేయాలి

### : సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశాకే భవిష్యత్ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తే ఎన్నికల్లో పోటీ చేయనని సీఎం చెప్పడం ప్రజలను మరోసారి మోసం చేయడానికేనని ఆయన ఆరోపించారు. ఆదివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో ఫార్మర్స్ డిస్కం ఏర్పాటు ప్రతిపాదన వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. రైతులకు కేసీఆర్ అందించిన 24 గంటల ఉచిత విద్యుత్‌ను రద్దు చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు మూడు గంటల కరెంట్ చాలని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "ఫార్మర్స్ డిస్కం అనేది రైతుల మెడకు ఉరితాడు. ఉచిత విద్యుత్‌ను పూర్తిగా ఎత్తివేయడమే దీని అంతిమ లక్ష్యం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సహా ఏ ఒక్క హామీని ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను రైతులు, పట్టణ ప్రజలు కూడా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాకముందు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో పరిశ్రమలు పవర్ హాలిడేలు ప్రకటించేవని, రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చి, దేశంలోనే తొలిసారిగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఆ విషయం చిట్‌చాట్‌లో చెప్పడం కాదు... అధికారికంగా ప్రకటించాలి: కవిత డిమాండ్



రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంశంపై మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడటం కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయానికి మీటర్లు బిగించేది లేదని కూడా ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలతో ముందుకెళుతున్నాయని ఆమె మండిపడ్డారు. రాష్ట్రంలో కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కవిత ఆరోపించారు. ఈ పేరుతో మిగిలిన రెండు డిస్కంలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కుట్రను అడ్డుకోవడానికి అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరించారు. అదేవిధంగా, కేంద్రం తీసుకొచ్చిన కొత్త సోలార్ జీవో కేవలం బడా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తుందని ఆమె విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును దసరా నాటికి ప్రతిపాదించకపోతే, తాను పాదయాత్ర చేపడతానని కవిత హెచ్చరించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 18 రోజుల పసికందు చేయి కోల్పోయిన ఘటనపై కవిత తీవ్రంగా స్పందించారు. ఇది చాలా దారుణమని, దీనికి ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులే బాధ్యత వహించాలన్నారు. ఆ చిన్నారి పేరిట ప్రభుత్వం రూ.25 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు.

### నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికత

# తీసుకువస్తాం

### : రేవంత్ రెడ్డి

- కొమురంబీమ్ జిల్లాలో సీఎం పర్యటన
- కోరారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశంలో పాల్గొన్న సీఎం
- రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరణ



నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికతను తీసుకువస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొమురంబీమ్ అసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి ఈరోజు పర్యటించారు. కోరారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారందరూ ఇళ్లను నిర్మించుకోవాలని అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇళ్లను ఇచ్చినట్లు చెప్పారు. త్వరలో రాష్ట్రం మొత్తంలో ప్రారంభించే ఇళ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇళ్లను ప్రారంభిస్తామని అన్నారు.

## పవన్ ను ఎంత అణచివేస్తే అంత పైకిలేస్తాడు: నాగబాబు



జనసేన పార్టీ ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ కొణిదెల నాగబాబు తన తమ్ముడు, జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ఆసక్తికరమైన, భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ రాజకీయ ప్రయాణాన్ని ఉద్దేశించి ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా నాగబాబు తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, "అదృష్టం అందరినీ వరించదు. కొందరు నిరంతరం శ్రమించి, వైఫల్యాలను చవిచూసి, వాటి నుంచే మళ్లీ పైకి లేచి విజయాన్ని సాధిస్తారు. అలాంటి విజయం సాధారణమైనది కాదు... అది ఒక చరిత్ర అవుతుంది. పవన్ కల్యాణ్ కథ అదే" అని పేర్కొన్నారు. "అధికార పక్షం లేదా ప్రత్యర్థులు ఆయన్ను అణచివేయాలని ప్రయత్నించినప్పుడు, అది ఆయనకు అతిపెద్ద విజయంగా మారుతుంది. ప్రస్తుతం జరుగుతున్నది కూడా ఇదే" అని నాగబాబు వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిళ్లను, సవాళ్లను పవన్ కల్యాణ్ తన విజయానికి సోపానాలుగా మార్చుకుంటారనే విశ్వాసాన్ని నాగబాబు వ్యక్తం చేశారు. తమ్ముడి రాజకీయ ప్రస్థానంపై ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. రేపు (జూన్ 2) పవన్ సభకు హైదరాబాదులో అనుమతి నిరాకరణ ఎదురైన నేపథ్యంలో నాగబాబు తాజా పోస్టు ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఎందుకు ఈ నిర్లక్ష్యం?

### : రేవంత్ ప్రభుత్వానికి రాంచందర్ రావు ప్రశ్న



తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో కొనుగోళ్లు సాగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

"చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరి ఇప్పుడెందుకు ఈ నిర్లక్ష్యం?" అని రాంచందర్ రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైనే ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లను ఆలస్యం చేస్తోందని, దిగుబడికి సంబంధించిన సరైన గణాంకాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలు సేకరించిన ధాన్యానికి మాత్రమే కేంద్రం నిధులు రీయింబర్స్ చేస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని గుర్తుచేశారు. ధాన్యం తరలింపులో జరుగుతున్న జాప్యంపై బీజేపీ చేసిన ఆందోళనలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. బీజేపీ నిరంతరాయంగా చేసిన నిరసనలు, పోరాటాల వల్లే ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాల్సి వచ్చిందని అన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం అంతో ఇంతో కదిలిందని చెప్పారు. రైతుల వద్ద మిగిలి ఉన్న ప్రతి ధాన్యం గింజను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమావేశంలో రేపు (జూన్ 2న) ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు రాంచందర్ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కరీతో పాటు పలువురు కేంద్ర సీనియర్ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పుడు తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు.

## హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం..

### క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!



హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.

## చల్లని కబురు.. మరో పది రోజుల్లో తెలంగాణకు నైరుతి రుతుపవనాలు!

- కేరళ, తమిళనాడు వైపు వేగంగా విస్తరిస్తున్న గాలులు
- రాష్ట్రంలో క్రమంగా తగ్గనున్న పగటి ఉష్ణోగ్రతలు
- ఈరోజు, రేపు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# కమలం పార్టీలో చేరికల జోష్...

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు మరియు వివిధ కాలనీవాసులు

హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 31:)ఇఃఇ
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల మీర్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మేకల కృష్ణ మరియు వివిధ కాలనీ వాసులు నాదర్గుల్ లోని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో....నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాములు కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసంతో ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని




పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు నీలా రవి నాయక్ , విజయ లక్ష్మీ రాజు ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి సిద్దాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సుల ప్రభాకర్, తులసి వెంకటేశ్వర్లు, కిషోర్, తుమ్మల రమేష్, జగన్ ముదిరాజ్, భాస్కర్, శ్రీను, శశి, లక్ష్మణ్, లింగస్వామి, సత్యనారాయణ, వెంకట్, మెరుగు శంకర్, రవికుమార్, శ్రీనివాస్, జి శ్రీనివాస్, రమేష్, బండి వెంకటేష్, మల్లయ్య, మహేష్, వెంకటేష్, సైదులు, సిద్ధార్థ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం కెఎల్ఆర్

## ప్రజాపాలనలో ప్రతీ ఇంటికి కాంగ్రెస్ సంక్షేమం: కిచ్చెన్న

## సాయంత్రం సీఎం లక్ష ఇండ్ల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం

## మహేశ్వరం మండలంలో 32 ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల్లో పాల్గొన్న కేఎల్ఆర్

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారిజూన్ 01:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం ఇంచార్జ్ ఇచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ జిల్లాలో లక్ష ఇండ్ల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.
మహేశ్వరం మండలంలో 32 ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించామని కేఎల్ఆర్ తెలిపారు.

మహేశ్వరం మండలంలోని పలు గ్రామాలలో..డబిల్ గూడ, సుభాన్ పూర్, మాణిక్యమ్మగూడ, మన్సాన్ పల్లి, చిన్నతూర్ప, అమీర్ పేట, మహేశ్వరం, గంగారం తండా గ్రామాల్లో పలు నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమంలో కె ఎల్ ఆర్ మాట్లాడారు.
రేపు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజాపాలనలో ప్రతీ ఇంటికి కాంగ్రెస్ సంక్షేమం చేరుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కలను పేదలకు నెరవేర్చుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని లక్ష్మారెడ్డి అన్నారు.గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రెండో విడతలో 2.50







లక్షల ఇండ్లను మంజూరు చేయనున్నట్లు కిచ్చెన్నగారు తెలిపారు.సన్నబియ్యం ఇచ్చి ప్రతీ పేదవాడి కడుపునింపేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.
దశాబ్ద కాలంలో ఒక్క ఇల్లు కట్టించని బీఆర్ఎస్ కు కాంగ్రెస్ సర్కార్ ను విమర్శించే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా కాన్వాయ్ లో పాల్గొనటంతో చూపరులను భారీ కార్ల వరుస ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించండి

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





హైదరాబాద్, జూన్ 01: బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆదర్శ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సనత్ నగర్ శాసనసభ్యుడు, హైదరాబాద్ జిల్లా సభ్యత్వ నమోదు అధ్యక్షుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన గోషామహల్ నియోజకవర్గం లో ఉన్న డివిజన్ మరియు బూతు స్థాయి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గం లో రెండు వందల ముప్పై ఐదు బూతులు ఉండగా బూతు ఇద్దరు చొప్పున పార్టీ నాయకులను నియమించుకోవడం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సవ్యంగా నిర్వహించుకోవడం బీ ఆర్ఎస్ పార్టీని కార్యకర్తలను బలోపేతం చేసుకోవడం,
సర్ బూత్ వైస్ గా ఉన్న ఓటర్ లిస్ట్ పర్యవేక్షించడం మన అనుకూలంగా ఉన్న వారిని ఓటర్ లిస్ట్ లో నుండి తొలగించుకోకుండా చూసుకోవడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని దిశ నిర్దేశం చేశారు. అదే రకంగా ఈ నెల 7 వ తేదీ ఆదివారం గోషా మహల్ నియోజకవర్గం డివిజన్ నాయకుల మరియు బూతు స్థాయి నాయకుల సమావేశం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి నియోజకవర్గంలో ఉన్న నాయకులు తప్పక సమావేశానికి హాజరు కావాల్సిందిగా తెలియజేయడం జరిగింది.

సమావేశంలో నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్చార్జిగా వచ్చిన నాగేందర్ గౌడ్, నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్. వి. మహేందర్ కుమార్. హైదరాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ కంటెస్టెడ్ ఎంపీగా పోటీ చేసిన గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఉద్యమకారులు, డివిజన్ స్థాయి నాయకులు, బూతు స్థాయి పాల్గొన్నారు.

# పేదోడికి గూడు, కూడు ఇందిరమ్మ రాజ్యంలోనే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 01:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని, సుభాన్ పూర్, మాణిక్యమ్మగూడ, చిన్నతూర్ప గ్రామాల్లోని ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్న



పేదోడికి కూడు, గూడు కల్పించేది నాటి నుంచి నేటి వరకు ఇందిరమ్మ రాజ్యంలోనేన్నారు కేఎల్ఆర్. సన్నబియ్యం ఇస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందన్నారు. దశాబ్ద కాలంలో ఒక్క ఇల్లు కట్టించని బీఆర్ఎస్ కు కాంగ్రెస్ సర్కార్ ను విమర్శించే అర్హత లేదన్నారు.లక్ష్మారెడ్డి పర్యటనతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా కాన్వాయ్ లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# వివో ఏలకు మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి కృష్ణ చారి జూన్ 1
వివో ఏళ్లకు మద్దతుగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈరోజు మద్దతుగా వివో ఎలా సమ్మెలో పాల్గొని ప్రభుత్వం వివో ఏల కోరికలను త్వరలోనే పరిష్కరించాలని కనీస వేతనము 26000 ఇవ్వాలని వాళ్ళని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆరోగ్య భద్రత కార్డు కూడా తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వం వీరి డిమాండ్లను ఇచ్చేవరకు వెన్నంటే ఉంటామని సబితా ఇంద్రా రెడ్డి గారు మాట ఇవ్వడం జరిగింది

# విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



పాపన్నపేట,మే31(హైద్రాబాద్ ఎస్టేట్):
మెదక్ జిల్లా,పాపన్నపేట మండల పరిధిలోని ఆమీరియా తండాకు చెందిన ఓ రైతు పాడి గేదె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. ఆదివారం గ్రామానికి చెందిన వాల్యకు చెందిన పాడి గేదె మేత కోసం వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు, బాధితుడు వాల్య తెలిపారు.ఈఘటనతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. జీవనాధారంగా ఉన్న పాడి గేదె మృతి చెందడంతో తమకు ఆర్థికంగా నష్టం వాటిల్లిందని బాధితుడు వాల్య వాపోయాడు.సంబంధిత అధికారులు ఘటనను పరిశీలించి,బాధిత రైతువాల్యకు తగిన పరిహారం అందించాలని కోరాడు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే ఖండన



పాపన్నపేట,మే31(హైద్రాబాద్ ఎస్టేట్):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పీ.శశిధర్ రెడ్డి ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నాయకుడు,ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఓ మంత్రిని టార్గెట్ చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపరచడం ఆయన అవి వేకానికిని దర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయటం చేతగాక ప్రతి పక్ష నాయకులపై నోటి దురుసుతో కించ పర్చటం తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఈలాంటి వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర ప్రజానీకం గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం అసమర్థత పాలనపై బావ బావ మరుదులు,మాజీ మంత్రులు కేటిఆర్,హరీష్ రావు లు కృష్ణార్జునల వలె కాంగ్రెస్ కౌరవ పాలనపై యుద్ధం చేస్తూ ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ మన్ననలు పొందుతూ ప్రతీ గ్రామంలో బి ఆర్ ఎస్ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. వచ్చి ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దెనెక్కడం ఖాయమని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.

# ప్రత్యేక అలంకరణలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు

స్థానిక గవరపాలెం శతకంపట్టు లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జేష్ట పౌర్ణమి ఆదివారం పురస్కరించుకొని శ్రీ కనకదుర్గ అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో.ఆలయ నిర్వాహకులు శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ చైర్మన్ బీమరశెట్టి వరహా నూకరాజు, మరియు కార్యవర్గం సభ్యులు శ్రీ గౌరీ పరమేశ్వర కమిటీ సభ్యులు, శ్రీ మరిడిమాంబ అమ్మవారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
02 మంగళవారం జూన్ 2026

# రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిగా శైలజ బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 1:-
రంగారెడ్డి జిల్లా: వ్యవసాయ అధికారిగా శైలజ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జిల్లా వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన డి. ఉష మే 31, 2026న ప్రభుత్వ సేవల నుంచి పదవీ విరమణ పొందడంతో ఆమె స్థానంలో శైలజ నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శైలజ మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రైతులకు సకాలంలో సాంకేతిక సూచనలు అందించడం, నూతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం కోసం కృషి చేస్తానన్నారు. వ్యవసాయ ఉత్పత్తి పెంపు, సుస్థిర వ్యవసాయ విధానాల ప్రోత్సాహం, పంటల వైవిధ్యీకరణ, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యాలని వెల్లడించారు. జిల్లాలోని రైతులు వ్యవసాయ శాఖ అందించే సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన మాజీ జిల్లా వ్యవసాయ అధికారి డి. ఉష సేవలను వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది కొనియాడారు. జిల్లా వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమం కోసం ఆమె చేసిన విశేష కృషిని గుర్తు చేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా నూతన జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన శైలజకు శాఖ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# శివసాయి నగర్ అభివృద్ధికి నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ

### కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధ్యక్షుడు జంగారెడ్డి హామీ



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 1:-
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జోన్ ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్ శివసాయి నగర్ కాలనీ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. కాలనీ వాసుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ అధ్యక్షుడిగా జంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా రామస్వామి, ఖజానాదారుగా శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా శశివర్ధన్ ఎన్నికయ్యారు. సోషల్ మీడియా కార్యదర్శిగా వెంకటేష్ బాధ్యతలు స్వీకరించగా, కార్యవర్గ సభ్యులుగా గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాజేష్, సంతోష్ ఎన్నికయ్యారు.అలాగే అధ్యక్షుడిగా జనార్దన్ రెడ్డి, సలహాదారుగా మల్లేశం, ప్రచార కార్యదర్శిగా మంగ్లా నాయక్, కార్యవర్గ సభ్యులుగా పూల్ సింగ్, రాజు, సురేష్, శేఖర్, అంజన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్ కీర్తన విజయానంద్ రెడ్డి, మాజీ కాలనీ అధ్యక్షుడు సంతోష్ హాజరై నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జంగారెడ్డి మాట్లాడుతూ, కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాలనీవాసులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని స్థానికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# " ఈసారైనా వర్షపు వరదల నుండి డ్రైనేజీ బురదల నుండి లోత ట్టు ప్రాంతాల ప్రజలను కాపాడతారా లేదా లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దశరథ నాయక్



జూన్ నెల వచ్చేస్తుంది వర్షాలు , మొదలవుతాయిలోతట్టు ప్రాంతాల కాలనీలు, అపార్ట్ మెంట్లు నివసించే ప్రజలు. వర్షపు నీళ్లలో మునిగి నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు ముఖ్యంగా స్కూల్ పిల్లలు ప్రతి సంవత్సరం ఇబ్బందులకు లోన్ అవుతున్నప్పటికీ అధికారులకు సూచిస్తున్నప్పటికీ అధికారస్తుల్లో చల్లడం లేదని ఆరో పించారు. వరద నుండి, డ్రై నేజీలు బురద నుండి దుర్గందం నుండి ప్రజలను కాపాడాలని మీడియా మిత్రుల ద్వార రాష్ట్ర ప్రభుత్వానికి మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. అదే మాదిరిగా జూన్ నుండి స్కూళ్ళు, కాలేజీలు మొదతాతాయి. అన్ని స్కూళ్లకు కాలేజీలకు బాత్రూముల సౌకర్యం కల్పించి విద్యార్థులను అసౌకర్యాల బారి నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు , బాత్ రూములకు మరమత్తులు చేసి కలర్ వేసి పిద్దం చేయాల వల్లలకు శుభ్రమైన, నాణ్యమైనభోజనం, వసతి, దుప్పట్లు, పాఠ్యపుస్తకాలు, దుప్పట్లు, కాస్మోటిక్స్, పెన్నులు, పెన్సిల్లు అన్ని ముంగాగానే కందే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వా నికి సూచించారు.. బాల, బాలికల భద్రత కొరకు సీసీ కెమెరాలు, సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి అని లేబర్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నట్టు నాయక్ తేలిపారు

# జనగణన ఇంటి సర్వే గడువును మరో 15 రోజులు పొడిగించాలి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, జూన్ 01: దేశవ్యాప్తంగా కొనసాగుతున్న జనగణన ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే (హౌస్ లిస్టింగ్) గడువును మరో 15 రోజులు పొడిగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రధానమంత్రికి ఓ లేఖ వ్రాశారు. రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో వేసవి సెలవులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్యా అవసరాల కారణంగా లక్షలాది కుటుంబాలు తమ నివాస గృహాలకు దూరంగా ఉండటంతో ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో జరగలేదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తాజాగా వెలువడిన అధికారిక సమాచారం ప్రకారం తెలంగాణలోనే సుమారు 20 లక్షల ఇండ్లలో సర్వే ఇంకా పెండింగ్లో ఉన్నట్లు వెల్లడైందన్నారు. రాష్ట్ర జనాభా 4 కోట్లకు పైగా చేరే అవకాశమున్న నేపథ్యంలో ప్రతి కుటుంబం వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం అత్యంత కీలకమని గుజ్జ సత్యం అన్నారు. జనగణన అధారంగానే సంక్షేమ పథకాల రూపకల్పన, నిధుల కేటాయింపు, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేకించి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, వలస కార్మికులు, అద్దె ఇళ్లలో నివసించే కుటుంబాలు మరియు విద్యార్థుల వివరాలు నమోదు కాకుండా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే గడువు ముగిసే సమయానికి ప్రజలు తమ స్వగ్రామాలు, నివాస ప్రాంతాలకు పూర్తిగా చేరుకోకపోవడంతో అనేక కుటుంబాలు జనగణనకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. జనగణనలో ఒక్క కుటుంబం కూడా మినహాయింపుకు గురికాకుండా సమగ్ర సమాచారం సేకరించాలంటే కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రస్తుత గడువును కనీసం మరో 15 రోజులు పొడిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సర్వేపూర్తి కాని ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మిగిలిన కుటుంబాల వివరాలను నమోదు చేయాలని సూచించారు. సమగ్ర జనగణన ద్వారానే దేశంలోని అన్ని సామాజిక వర్గాల నిజమైన జనాభా, ఆర్థిక సామాజిక పరిస్థితులు వెలుగులోకి వస్తాయని, తద్వారా అభివృద్ధి ఫలాలు ప్రతి వర్గానికి సమానంగా చేరే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# VOA ల ధర్నాకు మద్దతు పలికిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 1
మహేశ్వర మండల కేంద్రంలో గత 15 రోజులు ఖూూ ల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని మహేశ్వరం మండలానికి సంబంధించిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ IKP పరిధిలో పనిచేస్తున్న ఖూూ లు గత 15 రోజులుగా మండల కేంద్రంలో నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నా నేపథ్యంలో మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి మండల కేంద్రంలోని ధర్నా ప్రాంతం చేరుకొని వారి సమ్మెకు మద్దతుగా నిలిచారు.. ఈ సందర్భంగా లిసబితా ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ :- రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఖూూ లకు ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వెంటనే అమలు చేసి గౌరవ వేతనంగా నెలకు 20 వేలు వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం ౹ూూజూ చైర్మన్ పాండు యాదవ్ ,౹ూూజూ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి , మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజు నాయక్ , మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్ పోతర్ల అంబయ్య యాదవ్ , స్వర్ణగంటి ఆనందం , ఉప సర్పంచ్ జోరల్ల రమేష్ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ చిలకమర్రి నరసింహ హీూ సమీర్ , ౹ూూజూ డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్ పోల్కం బాలయ్య మండల్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఆదిల్ అలీ , సుధాకర్ రెడ్డి మహేశ్వరం బిఆర్ఎస్ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్, వాడుసభ్యులు ఆజం ఆకుల వీరి బాబు రేవెల్ల చంద్రమౌళి మరియు సున్నం కృష్ణ ఆవుల కాడి శ్రీశైలం దుడ్డు కృష్ణ యాదవ్ మిద్దింటి సురేష్ తెల్జిరి శ్రీశైలం కటికల పరమేష్ మోతి కృష్ణ కటికల శంకర్ కట్నం బీరప్ప తింగిరికారి నరేష్ మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రారంభమైన భద్రతా అవగాహన వారోత్సవాలు.




హైదరాబాద్ ఎస్టేట్ 01 జూన్ మంచిర్యాల
సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ విభాగం ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో ప్రత్యేక భద్రతా అవగాహన వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు నిర్వహించనున్నరు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ నేడు కేకేఓసీపీ ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓబీ ఆఫ్‌లోడింగ్ కార్మికులను ఉద్దేశించి ఆయన భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ. ప్రతి ఉద్యోగి సంస్థ నిర్దేశించిన భద్రతా నిబంధనలను, సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పని ప్రదేశంలో నిరంతరం అప్రమత్తంగా ఉండడం, వ్యక్తిగత రక్షణ పరికరాలను సంపూర్ణంగా వినియోగించడం మరియు భారీ యంత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చు. భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన వైఖరిని కలిగి ఉండాలని, సింగరేణిలో సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇంచార్జి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, మేనేజర్ రామరాజు, ఇంచార్జి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ పైడయ్య, ఎక్స్‌ప్రెస్‌వే జీఎం దినేష్ చౌదరి మరియు పెద్ద సంఖ్యలో సింగరేణి అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 129 ఫిర్యాదులు స్వీకరణ..

## పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### : కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 1:-
రంగారెడ్డి జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచవద్దని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ మొత్తం 129 అర్జీలను సమర్పించారు. ప్రజల సమస్యలను స్వయంగా విన్న జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ఒక సమర్థవంతమైన వేదిక అని పేర్కొన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 28 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించిన 101 దరఖాస్తులు అందగా, మొత్తం 129 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 2 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్న "పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ అవగాహన వారోత్సవాలను" విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే జూన్ 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై స్పందనాత్మకంగా వ్యవహరించి త్వరితగతిన పరిష్కారం చూపడంతో పాటు రాష్ట్ర అవతరణ దినోత్సవం, పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాభివృద్ధికి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డి ఈ ఓ వెంకటేశ్వర్లు

## విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా కలిసి పనిచేద్దాం

## నూతన డీఈఓను కలిసిన టీఎస్ఎస్ఓ ప్రతినిధులు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 1:-
జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)గా తాజాగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి నూతన డీఈఓ సమర్థ నాయకత్వం అందిస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాల కల్పన, పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో టీఎస్ఎస్ఓ ఎప్పటికప్పుడు చురుకైన పాత్ర పోషిస్తుందని, విద్యా వ్యవస్థ బలోపేతానికి అవసరమైన ప్రతి కార్యక్రమానికి తమ సంఘం సహకారం అందిస్తుందని తెలిపారు.
ఈ సమావేశంలో విద్యాశాఖకు చెందిన సిబ్బంది,




టీఎస్ఎస్ఓ నాయకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొని నూతన డీఈఓకు శుభాకాంక్షలు తెలిపారు.

# డంపింగ్ యార్డు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి..

## లేకుంటే ప్రజా పోరాటాలు ఉధృతం : సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 1:-
రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "చలో కలెక్టరేట్" పాదయాత్రకు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపన కోసం రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన భూముల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం ప్రజల ఆకాంక్షలకు విరుద్ధమని విమర్శించారు. పారిశ్రామికాభివృద్ధి పేరుతో భూములు సేకరించి, ఇప్పుడు చెత్త నిర్వహణ కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచన చేసి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనావాసాలు, వ్యవసాయ భూములకు దూరంగా ఉన్న నిర్మానుష్య ప్రాంతాల్లో



మాత్రమే ఇటువంటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని సూచించారు.
గత ప్రభుత్వ హయాంలో ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పరిశ్రమలను తీసుకురావాలనే లక్ష్యంతో భూములు సేకరించామని, కానీ ప్రస్తుతం ఆ దిశగా ఎలాంటి చర్యలు కనిపించడం లేదని పేర్కొన్నారు. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలను ఏర్పాటు చేయాల్సిన చోట డంపింగ్ యార్డు ప్రతిపాదించడం ప్రభుత్వ వైఖరిని ప్రశ్నార్థకంగా మారుస్తోందని విమర్శించారు. అదేవిధంగా ఫ్యూచర్



సిటీ పరిధిలోని భూముల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఎన్నికల సమయంలో రైతులకు భూములు తిరిగి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని ఆరోపించారు. రైతుల ప్రయోజనాల కంటే రియల్ ఎస్టేట్ వ్యాపారాలకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రభుత్వ చర్యలు కనిపిస్తున్నాయని మండిపడ్డారు. ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం త్యాగాలు చేసిన ప్రతి అమరవీరుడికి వందనం.

## రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు" మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 1:-
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలకు, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, మేధావులు చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం రాష్ట్రం అనేక రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని, వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధిలో విశేష పురోగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని



ప్రపంచానికి చాటిచెప్పిన ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.
రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను సాకారం చేయడమే వారికి నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.
రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని అన్నారు. రాష్ట్ర ప్రగతి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం



సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించడమే ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి దేశంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి సేవా పతకాలు అందుకోనున్న ఇబ్రహీంపట్నం పోలీసు అధికారులు

## ఏసీపీ కె.పీ.వి. రాజుకు ఉత్తమ సేవా పతకం సీఐ మహేందర్ రెడ్డికి సేవా పతకం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 1:-
రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం పోలీసు విభాగానికి గర్వకారణమైన సందర్భంగా నిలిచే విధంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఇద్దరు పోలీసు అధికారులు ప్రతిష్టాత్మక సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) కె.పీ.వి. రాజు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా పతకం అందుకోగా, ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేందర్ రెడ్డి సేవా పతకం అందుకోవడం విశేషం. పోలీసు శాఖలో విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, ప్రజలకు అందించిన సేవలు, శాంతి భద్రతల పరిరక్షణలో చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పతకాలను ప్రదానం చేసింది. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ, సమర్థవంతమైన పోలీసింగ్‌తో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఈ ఇద్దరు అధికారులు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం ఇబ్రహీంపట్నం పోలీసు విభాగానికి మరింత గౌరవాన్ని తీసుకొచ్చింది.
ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు ఏసీపీ కె.పీ.వి. రాజు కి, సీఐ మహేందర్ రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వారి సేవలు యువ పోలీసు



సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ అవార్డులు వ్యక్తిగత విజయాలే కాకుండా ఇబ్రహీంపట్నం పోలీసు విభాగం సమిష్టి కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ప్రజల భద్రత, సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తామని పోలీసు అధికారులు పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్ర స్థాయి సేవా పతకాలు అందుకోవడం ద్వారా ఇబ్రహీంపట్నం పోలీసు విభాగం మరోసారి తన ప్రతిభను చాటుకుని ప్రజల ప్రశంసలను అందుకుంది.

# పొలాలకు దారి లేక రైతుల ఆవేదన..

## కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 1:-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఖల్సా గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు శాశ్వత రహదారి ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.రైతుల వివరాల ప్రకారం, ఖల్సా గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 52, 53, 54, 56లలో సుమారు 24 ఎకరాల భూమిని 19 మంది రైతు కుటుంబాలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాయి. వీరిలో బీసీ, దళిత వర్గాలకు చెందిన కుటుంబాలు కూడా ఉన్నాయని తెలిపారు. అయితే, తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు అధికారికంగా ఎలాంటి బండ్లబాట లేదా రహదారి ఏర్పాటు చేయకపోవడంతో ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్వే నంబర్ 38/2లో ఉన్న గుట్ట ప్రాంతం మీదుగా, అలాగే సమీపంలోని ప్రైవేటు భూముల గుండా రాకపోకలు సాగించేవారమని తెలిపారు. ప్రస్తుతం ప్రైవేటు భూమి యజమానులు తమ భూముల గుండా వెళ్లేందుకు అనుమతి నిరాకరిస్తూ గోడ నిర్మించడంతో పొలాలకు వెళ్లే మార్గం పూర్తిగా మూసుకుపోయిందని రైతులు పేర్కొన్నారు. దీంతో వరి కోత అనంతరం ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించడం, ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు తీసుకెళ్లడం, కూలీలు పొలాలకు చేరుకోవడం కూడా కష్టసాధ్యంగా మారిందని వివరించారు. ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 38/2 ప్రాంతం లేదా సమీప గ్రామపంచాయతీ లేఅవుట్ నుంచి కనీసం 20 అడుగుల వెడల్పుతో అధికారిక రహదారి ఏర్పాటు చేసి తమకు వ్యవసాయం చేసుకునే అవకాశం కల్పించాలని రైతులు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్‌లను కోరారు. ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన వారిలో నాగళ్ళ పోచయ్య ఇశ్రాయేల్, జెనిగా నాగేష్, మంగళపల్లి గణేష్, కసరమోని యాదయ్య, బొడ్డు రవి, బొడ్డు రాములు తదితర రైతులు పాల్గొన్నారు.

# జన హృదయ నేతలకు జన్మదిన శుభాకాంక్షలు!




అభివృద్ధికి నిలువెత్తు రూపాలు, అచంచల ప్రజాదరణ కలిగిన జన హృదయ నేతలకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు! తమ అద్భుతమైన నాయకత్వ పటిమతో, నిరుపమానమైన సేవా గుణంతో మునుగోడు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ఆదర్శ ప్రజాప్రతినిధి, మునుగోడు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి.. మరియు.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, నకిరేకల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న జననేత, నకిరేకల్ శాసనసభ్యులు మరియు గౌరవనీయ ప్రభుత్వ విప్ గౌరవ శ్రీ వేముల వీరేశం గారికి.. ఇవే మా అక్షర సుమాల జన్మదిన శుభాకాంక్షలు! మీరు ఇద్దరూ భగవంతుని కృపాకటాక్షాలతో ఎల్లప్పుడూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రజా సంక్షేమమే ఊపిరిగా సాగుతున్న మీ రాజకీయ ప్రస్థానం మరింత దిగ్విజయంగా సాగాలని, భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి, ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాము. మీ నాయకత్వంలో ఉమ్మడి నల్గొండ జిల్లా, మా అడ్డగూడూరు మండలం మరియు వెల్దేవి గ్రామం ప్రగతి వైపు పయనించాలని ఆశిస్తూ, మరొక్కసారి మీకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. రొడ్డ సంధ్య నాగరాజు
కాంటెస్టెడ్ సర్పంచ్ - వెల్దేవి గ్రామపంచాయతీ, మండలం: అడ్డగూడూరు, జిల్లా: యాదాద్రి భువనగిరి.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



## కోడిపందాలు ఆడుతున్న నలుగురు అరెస్ట్..



కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మండలంలోని ఏఎస్ పేట గ్రామ శివార్లలో కోడి పందేలు ఆడుతున్నరని సమాచారంతో కసింకోట పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడులు కశింకోట సీఐ ఏ. స్వామి నాయుడు మార్గదర్శకత్వంలో, ఎస్సై సతీష్ కుమార్ మరియు సిబ్బంది ఏఎస్ పేట గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో దాడి నిర్వహించి కోడిపందాలు ఆడుతున్న నలుగురు నిందితులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి మూడు కోళ్లు మరియు రూ. 1400/- నగదు స్వాధీనం చేసుకొని, సంబంధిత కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నారు. మండలంలోని అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని కశింకోట పోలీసులు హెచ్చరించారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ మైన్స్ శాఖకు అప్పగించిన కసింకోట పోలీసులు..



కసింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న తరుణంలో వెదురుపత్తి గ్రామం నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు గుర్తించి తనిఖీ నిర్వహించారు. పరిశీలనలో సంబంధిత అనుమతి పత్రాలు లేనట్లు తేలడంతో రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని, తదుపరి చర్యల నిమిత్తం మైన్స్ & జియాలజీ శాఖ అధికారులకు అప్పగించారు. మైన్స్ శాఖ అధికారులు పరిశీలించి, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ప్రతి ట్రాక్టర్‌కు రూ. 8,000 చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా సి ఐ స్వామి నాయుడు అక్రమ మట్టి రవాణా, అక్రమ తవ్వకాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## శ్రీ నూకంబిక అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్న..





ఉత్తరాంధ్రఇలవేల్పు అనకాపల్లిలో గవరపాలెం లోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆదివారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా చుట్టుపక్కల నుండి పట్టణ గ్రామీణ ప్రాంతాలు నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి ముక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, కోటమి నాయకులు, భక్తులు తదిరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా పోలీసులకు పతకాలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఉత్తమ సేవలు అందించిన 632 మంది పోలీసులు, అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పతకాలను ప్రకటించింది. ఈ మేరకు ఈరోజు వారి పేర్లను ప్రకటించింది. విశిష్ట, అత్యుత్తమ మరియు ఉత్తమ సేవలకు గుర్తింపుగా, పోలీస్, విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధక బ్యూరో, ప్రత్యేక రక్షణ దళం, అగ్నిమాపక సేవల విభాగాలకు చెందిన సిబ్బందిని వివిధ పతకాలకు ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ చీఫ్ ప్రతాప్‌కు సీఎం సర్వోన్నత పోలీసు పతకం దక్కింది. భద్రాద్రి కొత్తగూడెం రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రవి, చెర్ల సీఐ రాజులకు తెలంగాణ పోలీస్ శౌర్య పతకాలను ప్రకటించారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ సంపత్, గ్రేహౌండ్స్‌లోని మరో ఏడుగురిని శౌర్య పతకాలు వరించాయి. 16 మందికి మహోన్నత సేవా పతకాలు, 94 మందికి ఉత్తమ సేవా పతకాలు, 50 మంది కఠిన సేవా పతకాలు, మరో 461 మంది సేవా పతకాలు అందుకోనున్నారు.

# మోత్కూర్ జనం గుండె చప్పుడు...

## అన్న మహేంద్రనాథ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు!




మోత్కూర్ మట్టికి పరిచయం అక్కర్లేని ఆత్మీయ నామం... ఈ గడ్డ మీద నడిచే ప్రతి సామాన్యుడి గుండె చప్పుడు... కష్టాల్లో ఉన్నవారికి 'నేనున్నాను' అంటూ కొండంత అండగా నిలిచే భరోసా... ప్రియతమ నాయకుడు అన్న మహేంద్రనాథ్ గారు!

గులాబీ దళం గర్వించే నాయకుడు

బీఆర్ఎస్ పార్టీకి ఒక బలమైన పునాది రాయిగా, గులాబీ జెండా నీడలో నిరంతరం శ్రమించే అలుపెరగని సైనికుడిగా మీరు చేసిన సేవలు అనన్యం. నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి, పార్టీ నాయకత్వం పట్ల అపారమైన విధేయత చాటుతూ, అహర్నిశలు ప్రజా సేవే పరమావధిగా జీవిస్తున్న నిరాడంబరుడు అన్న మహేంద్రుడు. పదవులు ఉన్నా లేకున్నా, ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అరుదైన వ్యక్తిత్వం నీది. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ముందుండి నడిపించే దళపతివి నువ్వు.

రైతన్నల పక్షపాతి

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నీ పాలనా కాలం మోత్కూర్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. ఆరుగాలం శ్రమించే రైతన్నల కష్టాలను స్వయంగా అర్థం చేసుకుని, వారికి అడుగడుగునా బాసటగా నిలిచిన రైతు పక్షపాతివి నువ్వు. ధాన్యపు రాశుల మధ్య రైతుల ముఖాల్లో చిరునవ్వులు చూసేందుకు మీరు పడిన తపన, మార్కెట్ యార్డ్‌లో అన్నదాతలకు కల్పించిన సదుపాయాలు మీ ముందుచూపుకు, నిబద్ధతకు సజీవ సాక్ష్యాలు. రైతుల స్వేదానికి సరైన విలువ దక్కేలా చేసిన మీ విశేష కృషిని మోత్కూర్ ప్రాంత రైతాంగం ఎప్పటికీ మరచిపోదు.

జన హృదయ విజేత

అందరివాడిగా, ఆత్మీయుడిగా... ఎప్పుడూ చెరగని చిరునవ్వుతో పలకరించే నీ స్వభావం, ఎదుటివారి బాధను తనదిగా భావించే నీ విశాల హృదయం నిన్ను మోత్కూర్ జనం మదిలో శాశ్వతంగా నిలిపాయి. యువతకు దిక్సూచిగా, వృద్ధులకు ఆసరాగా, ప్రతి ఒక్కరికీ ఆప్తుడిగా మారిన అన్న అడుగుజాడల్లో నడవడం యువతరానికి గర్వకారణం. కాలం, పరిస్థితులు మారినా సడలని నీ ఆత్మవిశ్వాసం యువతను ఎప్పుడూ చైతన్యవంతం చేస్తూనే ఉంటుంది.

జన్మదిన ఆకాంక్షలు

అన్నా... ఈ పవిత్రమైన పుట్టినరోజున ఆ భగవంతుని చల్లని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. నువ్వు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సకల అష్టైశ్వర్యాలతో విలసిల్లాలి. నీ భవిష్యత్ ప్రయాణం దేదీప్యమానంగా సాగాలి. ప్రజా క్షేత్రంలో నువ్వు మరెన్నో ఉన్నత పదవులను అధిష్టించి, నిన్ను ప్రాణంగా నమ్ముకున్న ఈ జనానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ...మోత్కూర్ ప్రజానీకం తరఫున, ఆత్మీయ మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషుల తరఫున, అన్న మహేంద్రనాథ్ గారికి... హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!

ఆర్.ఎన్.ఆర్ అక్షర జ్వాల

# పదవి విరమణ ఉద్యోగానికి గాని జీవితానికి కాదు

## విద్యుత్ శాఖలో 36 సంవత్సరాలుగా వివిధ హోదాలో సేవలు అందించిన కేఎల్ శ్రీనివాస్





హైదరాబాద్, జూన్ 01:
పదవి విరమణ ఉద్యోగానికే గాని జీవితానికి కాదని మిగిలిన శేషా జీవితాన్ని కుటుంబ సభ్యుల మధ్య హాయిగా గడపాలని, టీజీఎస్ పీడీసీఎల్ సీఎండీ, జీటేష్ పాటిల్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ లో 36 సంవత్సరాల పాటు, ఏఈ, ఏడిగా, విజిలెన్స్ అధికారిగా, వివిధ హోదాలో సమర్థవంతంగా విధులను నిర్వహించి ప్రజలకు,ఇటు ప్రభుత్వానికి, శ్రీనివాసరావు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. విద్యుత్ శాఖలో ఏడీగా హోదాలో పదవి విరమణ చేసిన సందర్భంగా, సిఎండి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా, ఎండనక, వాననక, పండగలు సెలవులను సైతం లెక్కచేయకుండా, 36 సంవత్సరాల పాటు విద్యుత్ శాఖలో, ఎలాంటి మచ్చ లేకుండా సమర్థవంతంగా, విధులు నిర్వహించి ఈరోజు పదవి విరమణ పొందడం బాధాకరంగా ఉందన్నారు, ఆనాటి జేసీఏ సాటి ఉద్యోగస్తులకు అధికారులకు సహాయంతో ఉద్యోగ ధర్మాన్ని అని అనుసరించిన వాడు, శ్రీనివాస్ అని కొనియాడారు, విద్యుత్ శాఖ ప్రభుత్వ ఖజానాకు, విజిలెన్స్ విభాగంలో పనిచేసినప్పుడు, మొండి బకాయిలను సైతం వసూలు చేసి, సంస్థకు ఆర్థికంగా,అండగా నిలిచారని సందర్భంగా ఆయన గుర్తు చేశారు, పాతబస్తీలో సైతం ఎదురు నిర్వహించినప్పుడు శ్రీనివాసు, ఎలాంటి అధైర్య పడకుండా, మొండి బకాయిలను వసూలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు, కొన్ని సందర్భాల్లో ఆయన పై దాడులు చేసేందుకు ప్రయత్నించిన శ్రీనివాస్ మొక్క పోయిన ధైర్యంతో, విధులను సక్రమంగా నిర్వహించారని ఆయన తెలిపారు, ఇలాంటి ఉద్యోగి నేడు మన మధ్య ఉండకపోవడం కొత్త బాధగా ఉందని, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగి, ఎన్నిటికైనా పదవీ విరమణ చేయాల్సింది ఉంటుందని, ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, అనంతరం కే ఎల్ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, ఉద్యోగులమంతా మీ వెంట ఉంటామని ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

## ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో పాల్గొన్న "ఎం వి ఆర్"

## : దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు







భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలతో నేరుగా మమేకమవుతూ, స్ఫూర్తిదా యకమైన ఆలోచనలు మరియు అభివృద్ధి సందేశాలను పంచుకునే ప్రతిష్టాత్మక రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 134వ ఎపిసోడ్ దేశవ్యాప్తంగా ఘనంగా ప్రసారమైంది. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని నర్సింగరావుపేటలో గల ఎంవిఆర్ ప్రధాన కార్యాలయం నందు..
బీజేపీ ముఖ్య నాయకులు ఎం వి ఆర్ వీక్షించారు.

ఈ సందర్భంగా ఎం వి ఆర్ మాట్లాడుతూ, దేశాన్ని ప్రగతి పథంలో నడిపిం చడంలో మరియు ప్రజల్లో నూతన ఉత్తేజాన్ని నింపడంలో ప్రధానమంత్రి మోదీ గారి 'మన్ కీ బాత్' కార్యక్రమం ఒక గొప్ప వేదికగా నిలిచిందని కొనియా డారు.
ఈ కార్యక్రమంలో ప్రధాని పంచుకున్న వినూత్న ఆలోచనలు, దేశాభివృద్ధికి సంబంధించిన సందేశాలు ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ప్రసారమైన ఈ 134వ ఎపిసోడ్‌ను విజయవంతం చేసినందుకు మరియు దేశ ప్రగతి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు ఎం వి ఆర్ హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గైపూరి రాజు, ద్వారపూడి రాజు,
గంటా సూరిబాబు, జాన్సన్, సతి మణికంఠ,కోరుకొండ వాసు తో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# ప్రేక్షకులు దేవుళ్లు.. సినిమా ఓ సేవ: జాన్వీ కపూర్





సినిమా చూసే ప్రేక్షకులు దేవుళ్లతో సమానమని త్వరలో విడుదల కానున్న 'పెద్ది' సినిమా హీరోయిన్ జాన్వీ కపూర్ అభిప్రాయపడింది. సినిమా తీయడం వారికి చేసే ఓ గొప్ప సేవ అని వ్యాఖ్యానించింది. వారి అభిప్రాయాలే నటీనటులను మరింత రాటుదేలేలా చేస్తాయని తెలిపింది.

అవే మమ్మల్ని మెరుగుపరుస్తాయి

ప్రేక్షకులను అలరించడానికే తాము నిరంతరం శ్రమిస్తామని జాన్వీ పేర్కొంది. సోషల్ మీడియాలో కొందరు సినిమా చూడకుండానే పెదవి విరుస్తుంటారని, అయినా వారి అభిప్రాయాలను తాము పూర్తిగా కొట్టిపారేయలేమని చెప్పింది. ప్రేక్షకుల అభిప్రాయాలు ఎంత కఠినంగా ఉన్నా.. అవి తమ పనితీరును మెరుగుపరుచుకోవడానికి ఎంతో సాయపడతాయని వివరించింది.

నిజాయతీ ఉంటే సినిమా ఆడుతుంది

మంచి ఉద్దేశంతో పూర్తి హార్డ్ వర్క్‌తో, నిజాయతీగా తీసే ఏ సినిమా అయినా కచ్చితంగా ప్రేక్షకులకు చేరుతుందని జాన్వీ ధీమా వ్యక్తం చేసింది. జనం తొందరగా ఒక అంచనాకు వచ్చేసినప్పటికీ సినిమాలో దమ్ముంటే ఆదరిస్తారని చెప్పింది. ప్రేక్షకులు ఇచ్చే ప్రతి ఫీడ్‌బ్యాక్‌ను మనస్ఫూర్తిగా స్వీకరిస్తానని స్పష్టం చేసింది.

'పెద్ది'పై నమ్మకం

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా వస్తున్న 'పెద్ది' సినిమాలో జాన్వీ నటించిన విషయం తెలిసిందే. ఈ భారీ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో శివరాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతిబాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్‌లో ఇటీవల వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారీ' సినిమాలో మెరిసిన ఈ భామ 'పెద్ది' ఎంతో నమ్మకంతో ఉంది.

# నచ్చని పనికి 'నో' చెప్పడమే నా సక్సెస్: యామీ గౌతమ్


బాలీవుడ్ నటి యామీ గౌతమ్ తన కెరీర్ విజయ రహస్యాన్ని మరోసారి పంచుకున్నారు. తాను నమ్మని పాత్రలు, కథలకు నిర్భయంగా 'నో' చెప్పడం నేర్చుకోవడం వల్లే వృత్తిపరంగా ఎదగగలిగానని ఆమె స్పష్టం చేశారు. ఇటీవలే మాతృత్వంలోకి అడుగుపెట్టినప్పటికీ, తన వృత్తిపరమైన నిర్ణయాల్లో ఎలాంటి మార్పు లేదని తెలిపారు.

ఇటీవల ఓ ఇంగ్లీష్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో యామీ ఈ విషయాలు వెల్లడించారు. "కెరీర్‌లో నిలదొక్కుకోవాలంటే కొన్నిసార్లు నమ్మకం లేని పనులకు కూడా 'నో' చెప్పడం నేర్చుకోవాలి. నా జీవితంలో ఆ మార్పు 2018లో 'ఊరి', 'బాలా' సినిమాల తర్వాత వచ్చింది. అప్పటి నుంచి నాకు నిజంగా నచ్చిన, నన్ను ప్రభావితం చేసే పాత్రలనే ఎంచుకుంటున్నాను. ఆ తర్వాతే నేను నిర్భయంగా ఉండటం మొదలుపెట్టాను," అని ఆమె వివరించారు. కేవలం ఉపాధి కోసం లేదా పరిశ్రమలో కనిపించడం కోసం సినిమాలు చేయనని గతంలోనూ యామీ స్పష్టం చేశారు. పనిలేకుండా ఉండటానికైనా సిద్ధమే కానీ, నమ్మకం లేని సినిమా మాత్రం చేయనని ఆమె గట్టిగా చెబుతారు. తనకు అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమే ముఖ్యమని యామీ పేర్కొన్నారు. "ప్రేక్షకుల ప్రశంసలకు మించిన పెద్ద అవార్డు మరొకటి లేదు. మిగతావన్నీ క్షణికమైనవి," అని ఆమె అన్నారు. ఈ ఎంపికల వల్లే ఆమె 'ఎ థర్స్ డే', 'దస్వీ', 'ఆర్టికల్ 370' వంటి విజయవంతమైన, విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.



# మైండ్ బ్లాక్! పింక్ డ్రెస్‌లో యాషికా ఆనంద్ గ్లామర్ డోస్!

కోలీవుడ్ బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ యాక్ట్రెస్ యాషికా ఆనంద్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తన హాట్ లుక్స్‌తో, అదిరిపోయే నటనతో కుర్రకారును మాయ చేయడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో మాత్రం ఫ్యాన్స్‌కు అస్సలు గ్యాప్ ఇవ్వదు ఈ ముద్దుగుమ్మ. తాజాగా యాషికా తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని రొమాంటిక్ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఆ క్రేజీ ఫోటోల ముచ్చట్లు మీకోసం. యాషికా ఆనంద్ తాజాగా ఒక అందమైన ఫ్లోరల్ డ్రెస్‌లో ఫోటోషూట్ చేసింది. పింక్ కలర్ ఫ్లోరల్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రెస్‌లో ఆమె అచ్చం ఒక రోజ్ ఫ్లవర్‌లా మెరిసిపోతోంది. ఈ అవుట్‌ఫిట్‌కు ఉన్న డీప్ వీ-నెక్ లైన్, షార్ట్ స్లీవ్స్ ఆమె గ్లామర్‌ను మరింత ఎలివేట్ చేశాయి. కింద అంచులు లేయర్లుగా ఉన్న ఫ్లేర్డ్ స్కర్ట్ మోడల్ ఈ డ్రెస్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కిల్లింగ్ పోజులతో కుర్రాళ్లకు నిద్ర లేకుండా: ఎప్పుడూ బోల్డ్ లుక్స్‌లో కనిపించే యాషికా, ఈసారి రొమాంటిక్ అండ్ స్టైలిష్ లుక్‌ను ఎంచుకుంది. తన అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో షేర్ చేసిన ఈ స్క్రీన్‌షాట్ ఫోటోలలో ఆమె ఇచ్చిన కిల్లింగ్ ఎక్స్‌ప్రెషన్స్ నెటిజన్ల మనసు దోచేస్తున్నాయి. ఇక సింపుల్ మేకప్, లూజ్ హెయిర్‌తో యాషికా అదరగొట్టేయడంతో ఈ ఫోటోలు కాసేపట్లోనే సోషల్ మీడియాలో తెగ వైరల్ బిగ్ బాస్ షోతో తిరుగులేని క్రేజ్: న్యూఢిల్లీలో పుట్టి పెరిగిన యాషికా, తమిళ ఇండస్ట్రీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంది. 'ధృవంగల్ పదినారు' సినిమాతో నటిగా మంచి మార్కులు కొట్టేసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత వచ్చిన 'ఇరుట్టు అరైయిల్ మురట్టు కుత్తు' అనే అడల్ట్ కామెడీ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఇక 'బిగ్ బాస్ తమిళ్ సీజన్ 2' లో కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చి, తన బోల్డ్ అండ్ స్ట్రెయిట్ ఫార్వర్డ్ నైజంతో ప్రతి ఇంట్లోనూ ఫేమస్ అయిపోయింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీ: యాషికా కెరీర్ గ్రాఫ్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతోంది. 'జాంబీ', 'బెస్టీ', 'డబుల్ టక్కర్', 'వెపన్' లాంటి సినిమాలతో అలరించిన ఈ బ్యూటీ, రీసెంట్‌గా 'రాజా భీమా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం ఆమె చేతిలో మరికొన్ని భారీ తమిళ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇక గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్ చేయడానికి కూడా ఆమె సై అంటోంది. ఒకవైపు డీప్ ఒలివ్ గ్రీన్ శాటిన్ జాకెట్ వేసి క్లాసీగా కనిపించినా, మరోవైపు ఇలాంటి రొమాంటిక్ పింక్ డ్రెస్‌తో ఫ్యాన్స్ ముందుకు వచ్చినా అది యాషికాకే సాధ్యం. ఇక తన గ్లామర్ పవర్ ఏంటో మరోసారి నిరూపించిన ఈ కోలీవుడ్ భామ, రాబోయే రోజుల్లో మరిన్ని వైవిధ్యమైన సినిమాలతో సౌత్ ఇండస్ట్రీని ఏలేయాలని ఆశిద్దాం.



# రాజమౌళి సినిమాకు విరామం.. హైదరాబాద్‌లో ప్రియాంక రిలాక్స్




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా తన బిజీ షెడ్యూల్ నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ప్రస్తుతం దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేశ్‌బాబు సరసన 'వారణాసి' అనే భారీ చిత్రం కోసం ఆమె హైదరాబాద్‌లో షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం కాస్త సమయం దొరకడంతో పూర్తి రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లారు. తన సండే సరదాలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఆదివారం సాయంత్రం ప్రియాంక తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేశారు. స్విమ్మింగ్ పూల్‌లో సేదతీరుతున్న దృశ్యాలు, ఫేస్ మాస్క్‌తో స్కిన్‌కేర్ తీసుకుంటున్న ఫొటో, నేరేడు పళ్లు తింటున్న క్షణాలను ఆమె షేర్ చేశారు. "ఆదివారం అంటే ఇలా ఉండాలి.. ఇక వేసవి కోసం సిద్ధం" అనే క్యాప్షన్‌ను ఈ పోస్ట్‌కు జోడించారు. అంతేకాకుండా, అరుదైన నీలి రంగులో కనిపించి వార్తల్లో నిలిచిన పౌర్ణమి చంద్రుడి ఫొటోను కూడా ఆమె పంచుకున్నారు. ప్రియాంకకు క్రికెట్ అంటే ఎంత ఇష్టమో మరోసారి రుజువైంది. తన సోషల్ మీడియా స్టోరీస్‌లో పెద్ద స్క్రీన్‌పై ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను చూస్తున్న ఫొటోను షేర్ చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ)కు మద్దతుగా ఒక స్టిక్కర్‌ను జోడించి, "ఫైనల్ చూడకుండా ఎలా ఉంటాం" అని రాసుకొచ్చారు. గత కొన్ని నెలలుగా ప్రియాంక తన వృత్తిపరమైన కమిట్‌మెంట్ల కోసం అమెరికా, భారత్ మధ్య ప్రయాణిస్తూనే ఉన్నారు. 'వారణాసి' షూటింగ్‌తో పాటు పలు అంతర్జాతీయ ప్రాజెక్టులతోనూ ఆమె బిజీగా ఉన్నారు.

# మళ్లీ సినిమాల్లో నటిస్తున్న జయం రవి...

## 'బెంజ్'లో కీలక పాత్ర




ప్రముఖ నటుడు జయం రవి అభిమానులకు శుభవార్త. కొద్ది రోజుల క్రితమే వ్యక్తిగత కారణాలతో నటనకు తాత్కాలికంగా విరామం ఇస్తున్నట్లు ప్రకటించిన ఆయన, ఇప్పుడు అనూహ్యంగా లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్ (ాజఖ)లో అడుగుపెట్టారు. ఇందులో భాగంగా రాఘవ లారెన్స్ హీరోగా వస్తున్న 'బెంజ్' చిత్రంలో జయం రవి ఒక ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు అధికారికంగా వెల్లడైంది. ఇవాళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్ స్వయంగా ఈ విషయాన్ని ప్రకటించారు. 'బెంజ్' షూటింగ్ స్పాట్‌లో రవితో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ, "ాజఖలోకి స్వాగతం" అని పేర్కొన్నారు. ఈ చిత్ర కథానాయకుడు రాఘవ లారెన్స్ కూడా జయం రవికి సాదర స్వాగతం పలికారు. కొద్ది రోజుల క్రితమే జయం రవి ఓ మీడియా సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన భార్య ఆర్తి రవితో విడాకుల ప్రక్రియ పూర్తయ్యే వరకు, తనపై జరుగుతున్న సైబర్ వేధింపులు ఆగే వరకు ఏ సినిమాలోనూ నటించనని కన్నీటితో స్పష్టం చేశారు. అదే సమయంలో గాయని కెనీషా ఫ్రాన్సిస్‌తో తన బ్రేకప్‌ను కూడా అంగీకరించారు. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజులకే ఆయన 'బెంజ్' సెట్లో కనిపించడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. బక్కియరాజ్ కన్నన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నివిన్ పౌలీ విలన్‌గా నటిస్తున్నారు. 'ఖైదీ', 'విక్రమ్', 'లియో' చిత్రాల మాదిరిగానే డ్రగ్ మాఫియా నేపథ్యంలో ఈ సినిమా ఉండనుంది. ఇంత త్వరగా రవి తన నిర్ణయాన్ని ఎలా మార్చుకున్నారని, ఆయన వ్యక్తిగత సమస్యలు పరిష్కారమయ్యాయా అని అభిమానులు సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు.

# సమంతతో బంధంపై అసత్య ప్రచారాలు.. ఢిల్లీ హైకోర్టుకు నటుడు నాగ చైతన్య



టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగచైతన్య తన వ్యక్తిగత హక్కుల (పర్సనాలిటీ రైట్స్) పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నటి సమంత రుత్ ప్రభుతో తన గత బంధాన్ని ఉద్దేశించి కొన్ని వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానెళ్లు చేస్తున్న అసత్య ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం నాగచైతన్య ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆయన పేరు, ఫొటోలు, వీడియోలను వాడొద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పలు వెబ్‌సైట్లకు నోటీసులు కూడా జారీ చేసింది. నాగచైతన్య తరఫున సీనియర్ న్యాయవాది వైభవ్ గగ్గర్ వాదనలు వినిపించారు. "కొన్ని ఆన్‌లైన్ మాధ్యమాలు సమంతను చైతన్య మోసం చేశారని, ఆమె కెరీర్‌ను నాశనం చేశారని నిరాధారమైన కథనాలు ప్రచురిస్తున్నాయి. ఇది కేవలం విమర్శ కాదు, కచ్చితంగా వ్యక్తిగత వేధింపులు, ట్రోలింగ్ కిందకే వస్తుంది" అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, నటుడి ప్రతిష్ఠను కించపరిచేలా ఉన్న కంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. 'ఏ మాయ చేసావె' (2009) సినిమా సమయంలో పరిచయమైన నాగచైతన్య, సమంత 2017లో వివాహం చేసుకున్నారు. అయితే, నాలుగేళ్ల వైవాహిక జీవితం తర్వాత 2021 అక్టోబర్‌లో పరస్పర అంగీకారంతో విడిపోతున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఇద్దరూ తమ జీవితాల్లో ముందుకు సాగారు. నాగచైతన్య 2024 డిసెంబర్‌లో నటి శోభితా ధూళిపాళ్లను, సమంత 2025 డిసెంబర్‌లో దర్శకుడు రాజ్ నిడిమోరును వివాహం చేసుకున్నారు. ఇలా ఇద్దరూ కొత్త జీవితాలను ప్రారంభించి స్థిరపడినప్పటికీ, కొందరు పాత విషయాలనే పదేపదే ప్రస్తావిస్తూ ఆన్‌లైన్‌లో వ్యక్తిగత దూషణలకు పాల్పడుతుండటంపై నాగ చైతన్య న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.